ఉచిత రక్త పరీక్షలు

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ద్వారా గురువారం పట్టణంలో 100 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్య ప్రజలకు షుగర్, బిపి, హిమోగ్లోబిన్, బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రగడ ప్రభాకరమూర్తి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ మదీనా, అధ్యాపకులు వి.రామారావు, సురేష్, శివప్రసాద్, మేరీ రోజా లీనా, వాలంటీర్లు పాల్గొన్నారు.

రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

జిజిహెచ్‌లో సౌకర్యాల లేమి

- వేధిస్తున్న వైద్యుల కొరత
- ఏళ్ల తరబడి భర్తీ కాని ఖాళీలు
- దృష్టి సారించని కూటమి ప్రభుత్వం

కార్డియాలజీ విభాగం వద్ద వేచివున్న రోగులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)కు రోగుల తాకిడి రోజు రోజుకి పెరుగుతుంది. కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల నుంచే కాకుండా అటు పశ్చిమగోదావరి, ఇటు అనకాపల్లి జిల్లాల నుంచి రోగులు ఇక్కడికే వస్తుంటారు. రోజుకి సుమారు 3 వేల మంది ఓపి సేవలు పొందుతున్నారు. అయితే పేద, సామాన్య వర్గాల రోగులకు మెరుగైన సౌకర్యాలు జిజిహెచ్‌లో కొరవడ్డాయి. ప్రధానంగా వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సరిపడా డాక్టర్లు లేకపోవడంతో రోగులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. కీలక విభాగాల్లో సైతం ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఏళ్ల తరబడి వైద్యులకు కొరత వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

93 వైద్యుల ఖాళీ పోస్టులు

జిజిహెచ్‌లో 1,165 పడకలు ఉన్నాయి. అయితే రోగుల అవసరాలకు ప్రస్తుతం ఇవి సరిపోవడం లేదు. పడకల సంఖ్యను పెంచడంతోపాటు బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వం పెంచాల్సి ఉంది. ఇక్కడ 24 విభాగాలు ఉండగా 334 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, 241 మంది ఉన్నారు. ఇంకా 93 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జనరల్ మెడిసిన్ విభాగంలో ఆరుగురు ప్రొఫెసర్లు ఉండాల్సి ఉండగా ముగ్గురే ఉన్నారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్లు 16 మందికి 9 మంది పనిచేస్తున్నారు. ఒబిస్టిక్ అండ్ గైనకాలజిస్ట్‌లకు ఐదుగురికిగానూ ఒక ప్రొఫెసర్ పోస్టు ఖాళీగా ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 15 మందికి 12 మంది పని చేస్తున్నారు. మూడు ఖాళీలు ఉన్నాయి. ఇఎన్‌టి విభాగంలో ఇద్దరు ప్రొఫెసర్లు, ఒక అసోసియేట్ ప్రొఫెసర్ ఉండాలి. ఒక్కరూ లేరు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు నలుగురికి కేవలం ఇద్దరే పనిచేస్తున్నారు. కంటి వైద్య విభాగంలో ముగ్గురికి ఇద్దరు ప్రొఫెసర్లు, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లకు ఒక్కరు, ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇద్దరే విధుల్లో ఉన్నారు. ఇక్కడ ఇంకా 6 ఖాళీ పోస్టులు ఉన్నాయి. అనాటమీ విభాగంలో 8 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఐదు ఖాళీలు ఉన్నాయి. ఫిజియాలజీ విభాగంలో ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ముగ్గురే పని చేస్తున్నారు. బయో కెమిస్ట్రీ విభాగంలో ఇద్దరు ప్రొఫెసర్లకు ఒక్కరు, ఎనిమిది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఐదుగురు విధుల్లో ఉన్నారు. పరమసాలజీ విభాగంలో ఏడుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఐదుగురే పని చేస్తున్నారు. మైక్రోబయాలజీలో ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఐదుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారు. ఇక్కడ కూడా ఖాళీలు ఉన్నాయి. పాథాలజీ విభాగంలో 12 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఎనిమిది మంది పనిచేస్తున్నారు. మొత్తంగా ప్రొఫెసర్లకు 67 మందికి 43 మంది పని చేస్తుండగా 24 ఖాళీ పోస్టులు ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్లు 63 మందికి గాను 51 మంది ఉండగా 12 ఖాళీలు ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 204 మందికి గాను 247 మంది ఉండగా 57 ఖాళీలు ఉన్నాయి.

అత్యవసరమైతే అధోగతి

గైనకాలజీ, మెడికల్, ఆర్థో-పీడియాట్రిక్, జనరల్ సర్జరీ విభాగాలలో ఇద్దరు రోగులకు ఒకే మంచం ఉంటుంది. ఇక్కడ పడకలు, వెంటిలేటర్ల కొరత వేధిస్తోంది. ఇటీవల రోగుల సంఖ్య జిజిహెచ్ కు భారీగా పెరుగుతుంది. అయితే అందుకు తగిన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. సర్జికల్ బిల్డింగ్ బ్లాక్‌లో ఉన్న కార్డియాలజీ విభాగం ప్రతిరోజూ 80 నుంచి 100 మంది అవుట్‌పేషెంట్లను, 5 నుంచి 10 మంది అడ్మిషన్లను నిర్వహిస్తుంది. అయితే అనేకేళ్లగా ఇక్కడ వైద్యుల కొరత వేధిస్తోంది. చివరకు అత్యవసరమైన గుండె జబ్బుల డాక్టర్ ఏకకాలంలో విశాఖ కెజిహెచ్, కాకినాడ జిజిహెచ్‌లో పనిచేయాల్సి రావడం గమనిస్తే వైద్యుల పరిస్థితి తెలుస్తుంది. కీలకమైన కార్డియాలజీ విభాగంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సమస్య తీవ్రంగా మారింది. ఇక్కడ 45 పడకలు ఉన్నాయి. ఒక ప్రొఫెసర్, మరొక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ మాత్రమే సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యుల్లేని జిజిహెచ్‌ని నమ్ముకోలేని చాలామంది కార్పొరేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు.

అమెరికా గడ్డమీద సోషలిస్టు విజయం అనే బ్యానర్ ప్రదర్శిస్తున్న వామపక్షాల నాయకులు

న్యూయార్క్ ప్రజలకు వామపక్షాల అభినందన

ప్రజాశక్తి - కాకినాడ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నిరకాలుగా ఒత్తిడి చేసినా సోషలిస్టు భావాలు కలిగిన జోహ్రాన్ మమ్దానీని మేయర్‌గా గెలిపించిన న్యూయార్క్ నగర ప్రజలకు వామపక్ష పార్టీలు అభినందనలు తెలిపాయి. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో 'అమెరికా గడ్డ మీద సోషలిస్టు విజయం' అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జీ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి కేంద్రమైన అమెరికాలో సోషలిస్టు భావాలు వికసిస్తున్నాయని తెలిపారు. ఎప్పటికైనా కష్టజీవులు దోపిడీ విధానాలను ఎదిరిస్తారని, శ్రమజీవుల రాజ్యానికి పట్టం కడతారని చరిత్ర చెబుతుందన్నారు. తాజాగా న్యూయార్క్‌లో ట్రంప్ ఎన్ని రకాలుగా ఒత్తిడిలు చేసినప్పటికీ సోషలిస్టు భావాలు కలిగిన జోహ్రాన్ మమ్దానిని గెలిపించడం చారిత్రాత్మకం అన్నారు. అమెరికాలో ట్రంప్, భారత్‌లో మోడీ వంటి మితవాద పార్టీలు అధికారం చేపట్టి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రజలను విభజించి రాజకీయాలను ఓటించి(?), కష్టజీవుల శ్రేయస్సు కోసం పనిచేసే సోషలిస్టు విధానాలు ముందుకు రావాలన్నారు. మమ్దానీ హామీల్లో కార్మికుల కనీస వేతనం రోజుకు 30 డాలర్లు అమలు చేస్తామని, ఇంటి అద్దెలపై ఫ్రీజింగ్ పెడతామని, ఉచిత రవాణా, విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకు వస్తానని చెప్పారన్నారు. ప్రస్తుతం న్యూయార్క్ ప్రజల స్ఫూర్తి ప్రపంచమంతా కొనసాగాలని వామపక్షాలు ఆకాంక్షిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబిరాణి, నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, న్యూ డెమోక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్.రాఘవులు, సుహాసిని, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నాయకులు మలక వెంకటరమణ, కె.వీరభద్రం(?), చంద్రమళ్ళ పద్మ, టి.రాణి, అనపర్తి ఏడుకొండలు, కె.శేఖ, ఆర్.రమేష్, టి.వీరబాబు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, సురేష్, నాగేశ్వరరావు, సంధ్య, విజయ, ఏసు, పద్మ పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర సవరణకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై అధికారులు పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, నగర పాలక సంస్థ కమిషనర్ కెటి.సుధాకర్, బిపి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాస రావు, డిటి జగన్నాథం పాల్గొన్నారు.

చలమలశెట్టి సునీల్‌కు పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పిత్రువియోగంతో బాధపడుతున్న ప్రముఖ వ్యాపారవేత్త చలమలశెట్టి సునీల్‌ను విజయవాడలో ఎంఎల్ఎలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. సునీల్ తండ్రి డాక్టర్ చలమలశెట్టి సురేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎలు, నాయకులు

కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్‌సిఎం ప్రాంగణంలో సిఐటియు మండల మహాసభ జరిగింది. మండల గౌరవ అధ్యక్షులు చంద్రమళ్ళ పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కార్మికులను కారు చౌకగా పెట్టుబడుదారులకు బానిసలుగా మార్చుతుందన్నారు. ఎందరో ప్రాణత్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని పక్కన పెట్టి నేడు రోజుకు 10 గంటలకు కార్మికులు పని చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం చేయడం పెట్టుబడుదారులకు అడుగులకు మడుగులు వత్తడమేరనని అనానరు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు భద్రతే లేని ఈ రోజుల్లో నైట్ షిఫ్ట్‌లు అనుమతి ఇవ్వడం దారుణమన్నారు. పని గంటలు పెంచుతూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు పెంచాలనే ఆలోచన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం సిఐటియు కన్వినింగ్ కమిటీ నియమించారు. నూతన కన్వీనర్‌గా ఓరిగంటి నందీశ్వరుడు, కో కన్వీనర్లుగా తులసి, సత్యవతి, వెంకటలక్ష్మి, ఇందిరతోపాటు, మరో 16 మందితో కమిటీని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది. ఈ మహాసభలో సిఐటియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న శేషబాబ్జి

కాంట్రాక్టర్‌తో కార్మికుల చర్చలు విఫలం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శానిటేషన్ విభాగంలో పనిచేసే కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఆందోళన కొనసాగుతుంది. గురువారం కాంట్రాక్టర్‌తో జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో తమ పోరాటం కొనసాగిస్తున్నామని యూనియన్ అధ్యక్షులు సిహెచ్.విజయకుమార్ తెలిపారు శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. గురువారం జరిగిన చర్చలను కార్మికుల అందరితో జర్నల్ బాడీలో చర్చించి తర్వాత కాంట్రాక్టర్ చెప్పిన వేతనానికి కార్మికులు ఎవరు అంగీకరించలేదని కాబట్టి పోరాటం కొనసాగుతుందన్నారు. శనివారం మరో దఫా చర్చలు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు వస్తారని, శనివారం జరిగే చర్చల్లో కార్మికులకు అనుకూలమైన వేతనం వస్తే ఆందోళన విరస్తామని లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామన్నారు. కాంట్రాక్టర్ చర్చల పేరుతో కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిజిహెచ్ సూపరింటెండెంట్ తక్షణమే కలగజేసుకోవాలని కోరారు. శానిటేషన్ కార్మికుల పోరాటానికి జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏచూరి శ్రీను, కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు శేషు, రమేషు, వాసు, ఏసు, మంగ, తలుపులమ్మ, లక్ష్మీప్రియ, కృష్ణవేణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నేడు 'అధికారులతో విద్యార్థులు ఒకరోజు'

ప్రజాశక్తి - సామర్లకోట

బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా 'అధికారులతో విద్యార్థులు ఒకరోజు' కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్టు సిడిపిఒ జి.ఉష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా శాఖ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో విద్యార్థులు ఒక రోజు మండల ప్రభుత్వ కార్యాలయాల సందర్శన ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రజా పరిపాలనతో ప్రత్యక్ష పరిచయం, క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తలపెట్టినట్లు చెప్పారు. తరగతి గది పౌర శాస్త్ర పాఠాలను క్షేత్ర స్థాయిలో అనుసంధానిస్తున్నారో వివరిస్తామన్నారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం పట్టణంలోని పెద్ద తపాల కార్యాలయం, మండల పరిషత్, ఉపాధి, వెలుగు, పిహెచ్‌సి, మండల రెవెన్యూ, మున్సిపల్, వ్యవసాయ పరిశోధన కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు.

సోమేశ్వరరావుకు సర్వేపల్లి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కార్యాలయాధికారిగా సేవలందిస్తున్న అంతర్జాల పక్ష పత్రికల సంపాదకుడు జి.సోమేశ్వరరావుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుకు ఎంపికయ్యారు. చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ ఫౌండేషన్ ప్రతీ ఏడాది అందిస్తున్న అవార్డుల్లో భాగంగా ఈ ఏడాది సోమేశ్వరరావుకు ఎంపిక చేసిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావును యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ రవితంగజన్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్‌లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సోమేశ్వరరావును అభినందిస్తున్న శ్రీనివాసరెడ్డి

రోటరీ ఫౌండేషన్‌కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - కాకినాడ

విజయనగరంలో జరిగిన రోటరీ ఫౌండేషన్ సెమినార్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ గోల్డెన్ జూబిలీ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎస్‌సి హెచ్‌ఎస్. రామకృష్ణ ది రోటరీ ఫౌండేషన్‌కు రూ.1 లక్ష విరాళం అందజేశారు. విరాళానికి సంబంధించిన చెక్కును ఆయన డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ్ చక్రవర్తి, డాక్టర్ ఎస్‌విఎస్.రావుకి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం, తాగునీటి ప్రాజెక్టులు, శాంతి స్థాపన, పేదరిక నిర్మూలన వంటి ప్రపంచ వ్యాప్త సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ప్రతి రోటేరియన్ తమ సామర్థ్యానికి తగిన విధంగా ఫౌండేషన్‌కు విరాళం అందించి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

రామకృష్ణను అభినందిస్తున్న కల్యాణ్‌చక్రవర్తి, రావు

నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన 1318 వరి రకం నిలబడి ఉన్నప్పటికీ 50 శాతం పైబడి నష్టం జరిగిందని, ఈ రకానికి పంట నష్టం నమోదు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం మండలంలోని పటవల, కోరంగి పంచాయతీలలో వరి పంటలను సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల అన్ని పంటలకు నష్టం జరిగిందని, ముఖ్యంగా వరి పంటకు భారీ ఎత్తున నష్టం జరిగిందని అన్నారు. స్వర్ణ వరి రకం పంట నష్టం నమోదు చేసినప్పటికీ, 1318 వరి రకానికి నష్టం నమోదు చేయలేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదట ఎక్కువ నష్టం వాటిల్లిందని కావున ఆర్‌సికెల ద్వారా పంట నష నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు రోజులు గడువు పెంచిన కారణంగా ఈ రకానికి పరిహారం నమోదు చేయాలని కోరారు. ఈనిక దశలో ఉన్న కారణంగా బాగా నష్టం వాటిల్లిందని, ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి వెంట రైతు చంద్రాల బాబి ఉన్నారు.

పోలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

టెక్స్‌టైల్ యూనిట్లకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ యూనిట్లకు అవసరమైన స్థలాన్ని కేంద్ర చేనేత జౌళీ శాఖ సౌత్ జోన్ డైరెక్టర్ సి.ముత్తుస్వామి, డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహూ, చేనేత జౌళీ శాఖ సంచాలకులు రేఖారాణి, టెక్నికల్ సూపరింటెండెంట్ ఢిల్లీబాబు, రాష్ట్ర ఎడి వనజ పరిశీలించారు. గురువారం మండలంలోని చేబ్రోలు, తాటిపర్తి, చందుర్తి, దుర్గాడ, అలాగే కొత్తపల్లి, ఉప్పాడ, అమీనాబాద్ గ్రామాల్లోని చేనేత సొసైటీలను వాటి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 1600 మంది చేనేతకారుల అభివృ ద్ధికి ఎంపి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కృషితో రూ.15 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, యూనిట్లు ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామ న్నారు. ఈ పర్యటనలో జిల్లా ఎడి పెద్దిరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న అధికారుల బృందం

కార్టూన్ 'నిజం'



వైద్య విద్య ప్రయివేటీకరణపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి, తాళ్లరేవు

వైద్య విద్య కళాశాలల ప్రయివేటీకరణపై వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం జరిగింది. యు.కొత్తపల్లి మండలంలోని కొండవరం, ఇసుకపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కానాల సుదర్శన్, నాయకులు గొల్లపల్లి వీరభద్రరావు, గాది గంగబాబు, పెనుమల్లు శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరకం దివాకర్‌రెడ్డి, సన్నిపోయిన ఎలీషా, గుర్రాల తాతారావు, కూత నాగిరెడ్డి పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలంలోని పిల్లంకలో వైసిపి రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో, వైసిపి మండల కన్వీనర్ కాదా గోవింద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన రచ్చబండ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్, సిఎసి సభ్యులు పితాని బాలకష్ణ, రామచంద్రాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్, రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం గోవలంక, ఇంజరం, ఉప్పంగల, లచ్చిపాలెం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి కోటి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముద్దన వెంకటశివరామప్రసాద్, శాఖ శంకరుడు, వెంటపల్లి నూకరాజు, పంపన రామకృష్ణ, లచ్చిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

షిప్‌ల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న షేక్ ఖలీఫతుల్లా భాషా

పోర్టు సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తా

ప్రజాశక్తి - కాకినాడ

పోర్టు సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఎపి ఛైర్మన్ షేక్ ఖలీఫతుల్లా భాషా అన్నారు. గురువారం పోర్ట్‌లో శాన్ మెరైన్ కంపెనీ అధినేత షేక్ అహ్మద్ అలీషాను కలసి షిప్ బిల్డింగ్ యార్డ్‌ను సందర్శించారు. ఈ కంపెనీకి ఎలక్ట్రిక్ షిప్పులు తయారు చేసేందుకు అనుమతి వచ్చిన నేపథ్యంలో దానికి సంబంధించిన వివరాలను స్థానిక కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. దీని ద్వారా ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పించే అవకాశం ఉంటుందన్నారు. దీనిని సాధించిన షేక్ అహ్మద్ అలీషాను ఆయన అభినందించారు. పోర్టు సమస్యలపై కలిసి పని చేద్దామని ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావుతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆర్‌టిఐ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పప్పు దుర్గారమేష్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ, షేక్ ఇమామ్, ముస్లిం థింకర్స్ ఫోరం కో కన్వీనర్ హసన్ షరీఫ్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ హబీబ్ భాషా పాల్గొన్నారు.

డ్రెయిన్ పనులను తక్షణమే ప్రారంభించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్డులో మేజర్ డ్రెయిన్ పనులను తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ కోరారు. గురువారం ఆయన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం మేజర్ డ్రెయిన్ నిర్మాణ పనులను చేపట్టారని, అయితే ఆ పనులను మధ్యలో నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రెయిన్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. ఈ విషయమై ఇంజనీరింగ్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదన్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించి తక్షణమే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసకోవాలని ఆయన కోరారు.

అర్ధాంతరంగా నిలిపివేసిన డ్రెయిన్

నేరాలు ఘోరాలు

తండ్రిని గొంతు కోసి చంపిన కొడుకు

ప్రజాశక్తి-రాజానగరం

చెల్లెలి పెళ్లి విషయమై తండ్రితో వివాదం ఏర్పడడంతో ఆవేశంతో కుమారుడు తండ్రి తలను గోడకేసి కొట్టడమే కాక గొంతు కోసి హత్య చేసిన సంఘటన రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడులో గురువారం జరిగింది. రాజానగరం సిఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపిన వివరాలివి. వడిశెల అప్పారావు (49) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అప్పారావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం చేశారు. చిన్న కుమార్తెకు సంబంధాలు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల వచ్చిన ఒక పెళ్ళి సంబంధం వారు రూ.రెండు లక్షలు నగదు కావాలని అడగడంతో అంత సొమ్ము తాను ఇవ్వలేనని అప్పారావు వెనకడుగు వేశారు. ఈ విషయమై కుమారుడికి, తండ్రికి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. బుధవారం అర్ధరాత్రి దాటే వరకు ఈ విషయమై తండ్రి కొడుకుల మధ్య మరోసారి వివాదం చెలరేగింది. దీంతో ఆవేశానికి లోనైన సాయికుమార్ తండ్రి అప్పారావు తలను గోడకేసి కొట్టాడు అడ్డుకోబోయిన తల్లి వెంకటలక్ష్మి, సోదరి ప్రశాంతిని గదిలోకి నెట్టి తలుపు గొళ్లెం పెట్టాడు. ఆవేశం చల్లారకపోవడంతో సాయికుమార్ చాకుతో తండ్రి పీకను కోసి హత్య చేసాడని సిఐ వీరయ్యగౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వికె.రాయపురం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పిఠాపురం మండలం గోవిందరాజుపాలెం నుంచి మోటార్ సైకిల్‌పై కాకినాడ పని నిమిత్తం వెళ్తున్న సిరిసిపల్లి గొల్లబ్బాయి (80)ని వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జంతువుల కొవ్వు స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని మాధవనగర్లోని ఓ ఇంట్లో నిల్వ చేసినన జంతువుల కొవ్వును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జంతువుల కొవ్వును నిల్వ చేసినట్లు అధికారులకు వచ్చిన ఫిర్యాదుపై గురువారం ఎస్ఐ వి.మణికుమార్, పారిశుద్ధ్య అధికారి పి.ప్రభాకర్ అప్పారావు, ఆర్ఐ వెంకటేష్ ఆ ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో 21 డబ్బాల్లో నిల్వ చేసిన కొవ్వును గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిచామని, మిగిలిన జంతు కొవ్వును పారిశుద్ధ్య కార్మికులతో భూమిలో పూడ్చి పెడతామని అన్నారు. భవన యజమాని యిమ్మిడిశెట్టి మణికంఠపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

జీవితంపై విరక్తితో పురుగు మందు తాగిన మండలంలోని సూర్యారావుపాలెం గ్రామానికి చెందిన దువ్వాపు జయరాం (25) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. తల్లిదండ్రులు లేక, ఒంటరితనం భరించలేక, అతడు పురుగు మందు తాగినట్టు తెలుస్తోందన్నారు. అతడి మేనమామ నందమూరు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -దేవరపల్లి

రాజమహేంద్రవరం నుంచి ఏలూరు వైపు వెళుతున్న ఆర్‌టిసి పల్లె వెలుగు బస్సు దేవరపల్లి బస్టాండ్‌కు చేరుకునే సమయానికి బస్సు ఇంజిన్ బాయిలర్ అకస్మాత్తుగా వేడెక్కి ఆయిల్ లీకయ్యింది. వెంటనే అప్రమత్తమైన ఆర్‌టిసి సిబ్బంది బస్సులో ఉన్న ప్రయాణికులను తక్షణమే దించారు. ఆ సమయంలో బస్సు ప్రయాణికులతో నిండిపోయి ఉండటంతో ప్రయాణికులందరూ బస్సులో నుంచి హుటాహుటిన బయటకు పరుగులు తీశారు. ఎవరికీ ఎలాంటి గాయాలు అవలేదు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - కడియం

అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ ఎం.అమలాకుమారి మండలంలోని ఆరు టెన్త్ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్ సెంటర్లను గురువారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఎగ్జామినేషన్‌లో విద్యార్థుల పర్సంటేజ్ పెంపొందించేందకు తగు సూచనలు ఆయా పాఠశాలల హెచ్ఎంలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వై.నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఉమామహేశ్వరరావు, రమేష్ రాజు, ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ, సురేష్, సుధా, శీలారాణి, విశ్వనాథం, జయలక్ష్మి పాల్గొన్నారు.

కొటికలపూడికి పరామర్శ

ప్రజాశక్తి - కడియం

మాతృ వియోగంతో బాధ పడుతున్న, కడియపులంక సొసైటీ డైరెక్టర్, కూటమి నేత కొటికలపూడి వెంకటేశ్వరరావును గురువారం పలువురు నాయకులు పరామర్శించారు. తొలుత కొటికలపూడి వరలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో సొసైటీ చైర్మన్ గట్టి నరసయ్య, మాజీ సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, అంతరాష్ట్ర పూల మార్కెట్ అధ్యక్షులు నాగులపల్లి వీరబాబు, కూటమి నాయకులు బొరుసు సుబ్రహ్మణ్యం, పెనుమాక శేషగిరి, చిక్కాల శ్రీనివాస్, దాసరి ముత్యం, కొనగళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాళ్వాకు యూరియా కొరత లేదు

ప్రజాశక్తి - చాగల్లు

రాబోయే దాళ్వా వరి పంటకు ఎటువంటి యూరియా కొరతా లేదని కొవ్వూరు ఎఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ తెలిపారు. ఆయన అధ్యక్షతన గురువారం మండలంలో నాలుగు సహకార సంఘాల అధ్యక్షులు బొల్లిన నాగేంద్ర, మద్దిపాటి రాఘవులు, అబ్బూరి సీతారామాంజనేయులు, ఎండ్రప్రగడ అబ్బులు, సిఇఒలతో సమావేశం నిర్వహించారు. కొవ్వూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సిఎస్.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కె.వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు.

బురదమయంగా పాఠశాల ఆవరణ

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక జెడ్‌పి పాఠశాలలో అడుగు పెట్టాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది బురదనీటిలోనే తరగతి గదుల్లో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గత పది రోజులుగా సాధారణ వర్షంతోపాటు, తుపాను ప్రభావంతో కురిసిన వర్షపు నీరు పాఠశాల ఆవరణలోంచి బయటకు వెళ్లేందుకు మార్గం లేకపోయింది. దీంతో పాఠశాల ఆవరణ అంతా బురదమయంగా మారింది. పాఠశాల ఆవరణలో ఉన్న వర్షపు నీటిని బయటకు పోయేందుకు అవసరమైన చర్యలు ఏమాత్రం కన్పించడం లేదు. పాఠశాలల అభివృద్ధే మా లక్ష్యం అంటూ ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు ఆచరణకు నోచుకోవడం లేదు. పాఠశాల ఆవరణను ఎత్తు చేయడం ద్వారా మురుగునీరు నిల్వ ఉండకుండా చేసే అవకాశాలు ఉన్నా ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచన చేయడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. తుపాను వీడి ఆరు రోజులు దాటినా నేటికీ వర్షపు నీరు పాఠశాల ఆవరణలోనే నిల్వ ఉండిపోయింది. దీంతో పాఠశాల ఆవరణ అంతా బురదమయంగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దోమలు పెరిగిపోయే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లీదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పాఠశాలలో మురుగునీరు నిల్వ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బురదమయంగా మారిన పాఠశాల ప్రాంగణం

ఇష్టారాజ్యంగా రోడ్డు తవ్వకాలు

ప్రజాశక్తి - కోటనందూరు

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజిపేట గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి ఏలేరు జలాలను తరలించేందుకు పైపులైన్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నాతవరం మండలం ఎంబి.పట్నం గ్రామం నుంచి కోటనందూరు, తుని, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల మీదుగా సుమారు 55 కిలోమీటర్లు పొడవునా పైపులైన్ నిర్మిస్తున్నారు. పైపులైన్ నిర్మాణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ప్రొక్లైన్లతో రోడ్డును తవ్వేస్తున్నారు. దీంతో కోటనందూరు నుంచి తుని వెళ్లే ప్రధాన రహదారిని అనుకోని ఉన్న కోటనందూరు శివారు బొద్దవరం, డి.పోలవరం, తాటిపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పైపులైన్ నిర్మాణం వల్ల ఏర్పడిన గోతుల్లో పడి ద్విచక్రవాహనదారులు గాయాలపాలౌతున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నిర్మాణ పనుల్లో నిబంధనలను పాటించాలని, గోతులను పూడ్చి, రోడ్డుపై మట్టి చేరకుండా, వర్షపు నీరు రాకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి డిఇ ప్రకాష్‌ను వివరణ కోరగా పైపులైన్ నిర్మాణానికి సంబంధిత సంస్థ రూ.70 లక్షల డిపాజిట్ చేశారని, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయలో ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక శిబిరం జరిగింది. ఈ శిబిరంలో విద్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ వసంత జగన్మోహన్‌రావు మాట్లాడుతూ 2027లో జరిగే ఎన్‌సిసి బి సర్టిఫికెట్ ఎగ్జామినేషన్‌లో పాల్గొనేం దుకు శిక్షణ పొందే విద్యార్థుల ఎంపిక కోసం ఈ శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. 18 ఆంధ్ర ఎన్సిసి బెటాలియన్ సెలక్షన్ అధికారులు మేజర్ ఎంఎస్.రావు, పి.శక్తివెల్, బిడిఆర్.రానా, దిలీప్ పున్, గరల్స్ క్యాడెట్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్ మనీషా ఈ ఎంపికలో పాల్గొన్నారు. విద్యాలయ సీనియర్ డివిజన్ అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ సనపల సత్యనారాయణ మాట్లాడుతూ 11వ తరగతి విద్యార్థులకు ఎన్‌సిసి సీనియర్ డివిజన్లో అడ్మిషన్ నిమిత్తం పరుగు పందెం, శారీరక దారుఢ్య పోటీలు, మెడికల్ టెస్టు, రిటెన్ టెస్ట్‌లు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, తదితర పోటీలను నిర్వహించి 29 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. వీరంతా తగిన శిక్షణ తీసుకుని 2027 ఫిబ్రవరిలో జరిగే ఎన్‌సిసి బి సర్టిఫికెట్ ఎగ్జామినేషన్‌కు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ జూనియర్ డివిజన్ అసోసియేషన్ ఆఫీసర్ ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో అధికారులు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితులకు మంజూరైన రూ.28.52 చెక్కులను ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అందజేశారు. గురువారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా సిఎంఆర్‌ఎఫ్ నిలుస్తుందన్నారు. గత 16 నెలల కాలంలో నియోజకవర్గానికి చెందిన బాధితులకు సుమారు రూ.5.80 కోట్లను సిఎంఆర్‌ఎఫ్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, ఒమ్మి బాలాజీ, రహీమ్, చింతలపూడి రవి, దేవు జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ చేసిన ఎంఎల్‌ఎ వనమాడి

ఘనంగా శాస్త్రవేత్త జానకీ అమ్మాళ్ జయంతి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాలలో శక్తి జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ, శాస్త్రవేత్త డాక్టర్ ఇకె.జానకి అమ్మల్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ పద్మశ్రీ డాక్టర్ జానకీ అమ్మల్ భారత దేశంలో చెరుకు సాగు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆమెను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ పరిశోధకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శక్తి జాతీయ స్థాయి స్వచ్ఛంధ సంస్థ జాతీయ సమన్వయ కర్త డాక్టర్ పద్మావతి వానపల్లి, క్యాంపస్ సైన్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల, ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ ఆంగ్ల ఆధ్యాపకురాలు జి. రాధామాధవి, శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ రాశింగం మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను, ఆహ్వానితులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.సత్యన్నారాయణ, మైక్రోబయెలజీ విభాగం అధ్యాపకులు అనిల్, డి.మాధవి రత్నప్రియ, కె.సుభాషిణి, లావణ్యారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలనలో పాల్గొన్న ఆదిత్య అకడమిక్ డైరెక్టర్ నాయుడు, ఇతరులు

పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

పనులను నాణ్యతతో పూర్తి చేయాలని నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ సూచించారు. జగ్గంపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. శెట్టిబలిజిపేటలో రూ.4 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న డ్రెయిన్, కోనేటి వద్ద జరుగుతున్న పార్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పర్యటనలో ఎంపిడిఒ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శివ, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జ్యోతుల నవీన్

ప్రమాదాలకు గురిచేస్తున్న పుష్కర కాలువపై వంతెన

వాహనదారులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రభుత్వాలు మారుతున్న వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. జగ్గంపేట నుంచి గోకవరం వెళ్ళే అర్ అండ్ బి రోడ్డులో ఉన్న పుష్కర కాలువ బ్రిడ్జి తరచూ మరమ్మతులకు గురవుతుంది. ఇనుప ఊచలు బయటకు రావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో స్థానిక వ్యాపారుల సహకారంతో బ్రిడ్జిపై పడ్డ గుంతను పూడ్చారు. అయితే మరోసారి ఇనుప ఊచలు బయటకు వచ్చాయి. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్లే తరచూ మరమ్మతులకు గురవుతుందని పలువురు విమర్శస్తున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జికి ఏర్పడుతున్న మరమ్మతులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై అర్ అండ్ బి ఎఇ సాయికిరణ్‌ను వివరణ కోరగా మరో రెండు రోజుల్లో మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు.

తవ్వారు...వదిలేశారు..!

ప్రజాశక్తి - సామర్లకోట

నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలో పైప్ లైన్ కోసం గోతులు తవ్వారు.. వాటిని అలానే వదిలేశారు. సామర్లకోట నుంచి పిఠాపురం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో పైపులైన్ నిర్మాణ పనులు కాస్తా ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. స్థానిక రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో నెలరోజుల క్రితం మున్సిపల్ వాటర్ ప్రాజెక్ట్ నిమిత్తం పైప్ లైన్ పనులు చేపట్టారు. కానీ పనులు పూర్తి చేయకుండా మధ్యలో వదిలిపెట్టారు. దీంతో రాజీవ్ గృహకల్పకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పైపులైన్ కోసం తీసిన గోతుల్లో పడి పలువురు గాయపడుతున్నారు. పనులను పూర్తి చేయటం, లేదా గోతులు పూడ్చటం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్వి వదిలేసిన పైప్ లైన్ గొయ్యి

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రామ్‌కుమార్

సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ అన్నామణి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీల్లో పని చేసే కాంట్రాక్ట్ సిబ్బంది ఆర్డర్ కాపీలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీలో ఉన్న 39 రికార్డులు పూర్తి చేయాలని తెలిపారు. రెవెన్యూ, వివిధ సర్వేలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రామ్‌కుమార్, ఎంపిడిఒ సెలట్‌రాజు, డిప్యూటీ ఎంపిడిఒ వి.సాగర్‌కుమార్, ఆర్ఐ బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఇద్దరు పిల్లలకు గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

స్థానిక పెద్దగూడెంలో ఇద్దరు చిన్నపిల్లలపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. దాడికి గురైన బాలుడు తల్లి లక్ష్మి మాట్లాడుతూ తన కుమారుడు నిహాల్ గురువారం సాయంత్రం స్కూలు నుండి ఇంటికి వస్తుండగా ఇంటికి దగ్గరలో ఒక వీధి కుక్క విచక్షణారహితంగా దాడి చేసిందని, బాలుడు పెద్దగా ఏడవడంతో చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి కుక్కను అడ్డుకుని తరమడంతో ఆ కుక్క బాలుడిని విడిచి అక్కడ నుంచి పారిపోయింది. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని తెలిపారు. ఆ కుక్క దాడిలో ఆ బాలుడికి సుమారు 6 గాయాల కావడంతో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంకు తీసుకు వచ్చారు. ఈ దాడికి ఒక గంట ముందు వ్యవధిలో అదే పేటలో జ్యోతి అనే చిన్నారి ఇంటి వద్ద ఆడుకుంటుండగా వీధి కుక్క దాడికి పాల్పడింది.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

కంటిపూడి రామరావు హైస్కూల్లో గురువారం వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం2012, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం-1989, నల్సా మాదక ద్రవ్యాల నిషేధ పథకం-2025పై న్యాయ అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారతాయని, బాలికల విద్య, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అసిస్టెంట్ ఎస్.విలియంకేరీ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి - నల్లజర్ల

దూబచర్లలో నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా సిఎస్‌బి బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసంఘమిత్ర విద్యాలయంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఏడవ తరగతికి చెందిన పెండెల్లి నవ్యకు ప్రథమ బహుమతి. మేక కావ్యకు ద్వితీయ బహుమతి లభించింది. గెలుపొందిన విద్యార్థులకు సిఎస్‌బి బ్యాంక్ మేనేజర్ మల్లేశ్వరి బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, సురేష్, సందీప్, చిట్టెమ్మ, చిరంజీవి పాల్గొన్నారు.

యానాం వార్తలు

నిరసన తెలియజేస్తున్న ఎఫ్‌టిసిఎల్‌ఆర్ సిబ్బంది

2వ రోజుకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజాపనుల శాఖలో 20 ఏళ్ల నుంచి ఎఫ్‌టిఎల్‌ఆర్‌లుగా పనిచేస్తోన్న 126 మందిని పర్మినెంట్ చేయాలని చేపట్టిన నిరసన గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. గురువారం సాయంత్రం ప్రజా పనుల శాఖ కార్యాలయం వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి ప్లకార్డులతో ఆందోళన చేశారు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

విచ్చలవిడిగా పేకాట స్థావరాలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో ఇష్టారీతిన పేకాటలు స్థావరాలు వెలుస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త పెసల వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. యానాంలో పేకాట, మాదకద్రవ్య వినియోగం పెరిగిపోయాయంటూ పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మెట్టకూరు, గోపాల్ నగర్ తదితర ప్రాంతాలు, బార్లు, రెస్టారెంట్లలో పేకాట ఆటలు నిర్వహిస్తున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు పోలీసులతో కుమ్మక్కై జూదాలను నిర్వహిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కొత్త బస్టాండ్‌లోని ప్రభుత్వ మున్సిపల్ భవనంపై అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. యువత పేకాట, మాదకద్రవ్యాల మత్తులో పడి తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పేకాటను అరికట్టేలా కృషి చేయాలని ఆయన కోరారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. స్థానిక ఎస్‌సి పేటకు చెందిన 20 ఏళ్ల అబ్బాయి సామర్లకోటకు చెందిన 15 ఏళ్ల బాలిక గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈనెల 3న సామర్లకోట ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆ బాలిక గొల్లప్రోలులోని అబ్బాయి ఇంటి వద్దకు వచ్చేసింది. దీంతో అబ్బాయి తల్లి గురువారం ఇరువురికి పెళ్లి చేసేందుకు ఏర్పాట్లు చేసింది. బాల్య వివాహం జరుగుతుందన్న విషయం తెలుసుకున్న బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దురారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానస దేవి సంఘటనా ప్రాంతానికి చేరుకుని వివాహాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహం వల్ల జరిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఆ బాలిక తల్లిదండ్రుల పూచికత్తుతో ఆ బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ మంగతాయారు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కలను పడుతున్న సిబ్బంది

వీధి కుక్కల పట్టివేత

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ పరిధిలో వీధి కుక్కలకు సంతానోత్పత్తి కలగకుండా పంచాయతీ కమిషనర్ ఎండి అలీషా అదేశాలతో చర్యలు చేపట్టారు. గురువారం పట్టణంలోని శివాలయం, మాన్యం వీరభద్ర ఫంక్షన్ హాల్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల్ని సిబ్బంది సంతానోత్పత్తి కలగకుండా శస్త్ర చికిత్సలు చేసేందుకు కాకినాడలోని సొసైటీ ఫర్ నేచర్ అండ్ యానిమల్ ప్రొడక్షన్ ఎబిసి సెంటర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.రఘుప్రసాద్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

తాళ్ళరేవు మండలం రంగనాయకపురం తాళ్ళరేవు గ్రామ పంచాయితీ, కాకినాడ జిల్లా గ్రామ కాపురస్తులగు మేడపాటి వెంకటలక్ష్మి, W/o. లోవరాజు కు సంబందించిన పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం ది. 22-08-2025 తేదిన ఆటోలో వచ్చుచుండగా మార్గం వధ్యలో పడిపోయినది. పాస్‌పోర్ట్ నెం.V1051400 ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు తెలుపగలరు.

మేడపాటి వెంకటలక్ష్మి
W/o. లోవరాజు
రంగనాయకపురం
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా
సెల్. 9949630246

CHANGE OF NAME

I, undersigned **KOTIPALLI SUBASINI** (old name), W/o. Kotipalli Srinivasa Rao, R/o. D.No.1-448/4, Teachers Colony, Rayudupalem, Ramanayyapeta, Kakinada Rural Mandal, Kakinada District, Andhra Pradesh - 533005. Changing my name from **KOTIPALLI SUBASINI** (old name) to **KOTIPALLI SUHASINI** (new name). Henceforth I am being called as **KOTIPALLI SUHASINI** (new name), W/o. Kotipalli Srinivasa Rao for all purposes.

BEFORE THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
M.V.O.P.No. 20 of 2025
Between :
Chinnari Venkata Lakshmi & Others ..Petitioners
and
Kurmadasu Subbarao & Others ...Respondents
To,
R1) Kurmadasu Subbarao, S/o. Chinna Sathiraju, aged 32 years, Driver of Lorry Bearing No. ATR 4199, Resident of D.No.1-138, Vengayammapuram Village, Jaggampeta Mandal, Kakinada District, Kakinada Junior Civil Judges's Courts Jurisdiction.
R2) Pinisetti Pullayya Raju Panasatti, S/o. Satyarao, aged 51 years, Owner of the Goods Carriage, Lorry Bearing No.ATR 4199, Resident of D.No.39-8-27, Nallavari Street, Kakinada, Kakinada Junior Civil Judge Court Limits Jurisdiction.
పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు వంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనుటలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 28-11-2025వ** సంవత్సరం తేదీకి మీకు ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
రెడ్డి అన్నవరం, అడ్వకేట్
గొల్లపాలెం, కాజులూరు మండలం,
కాకినాడ జిల్లా., Cell: 9553331888

IN THE COURT OF THE HON'BLE IIND ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: MEDCHAL
O. S. No: 730 OF 2023
Between:
Polini Venkata Rama Rao ...Plaintiff
AND
Smt. Maddipati Venkata Padmavathi and others ...Defendants
To
1) Smt. Maddipati Venkata Padmavathi W/o Late Srinivasa Rao
2) Maddipati Jyothi Sri D/o Late Srinivasa Rao
3) Maddipati Santhi Sri W/o Late Srinivasa Rao
Above all R/o: East Chodavaram Village, Nallajarla Mandal, East Godavari District-534791, Andhra Pradesh
Please take Notice that the Above named plaintiff has filed the above case against you in O.S. No.730 of 2023 for Recovery of amount against both of you on the file of the Hon'ble IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM IX ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DIST AT: MEDCHAL was pleased to ordered on 25-10-2025 in O.S. No. 730 of 2023 for publication the above case is posted on **16-12-2025** and you are hereby called upon to appear in the court on that day at **10.30** AM either in person or through an Advocate. If you failed to attend the Court on that day the case will be disposed as Ex-Party against you.
// BY ORDER OF THE HON BLE COURT//
Sd/- M/s. CHEVURI RAMESH,
Chelluri Gayathri, Advocates & Advocates,
Office Address: H. No. 6-124/1863-1872,
F-No. 307, Sai Parimala Nivas, Opp: Canara Bank, Kakatiya Hills, Pragathi Nagar Main Road, Medchal-Malkajgiri District-500 090 TG.
Cell No. 9849088719.

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 66/2024
O.S. No. 280/2013
Between:
లావేటి రాజు ...DHr
AND
చుక్కల నూకరాజు, W/o. (లేటు) అప్పారావు, హిందూ, వయస్సు 72 సం॥లు, డో.నెం. 45-14-15, రామాలయం వీధి, తాడితోట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా ...JDr
పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. **03-12-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తి వివరములు
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్ట్రర్‌లో చేరిన గోరక్షణపేట, సిమెంటరీ పేట, ఆంధ్రా నగర్‌లో గల 150 చ॥గ॥ విస్తీర్ణంలో డోర్ నెం. 45-14-15కు హద్దులు.
తూర్పు: ప్లాట్ నెం.540, **దక్షిణం:** ప్లాట్‌నెం. 532, **పడమర:** 25 అ॥ రోడ్డు. **ఉత్తరం:** ప్లాట్ నెం.30
DHr విలువ : రూ. 40,00,000/-
అమీనా విలువ: రూ. 60,00,000/-
మార్కెట్ విలువ: రూ. 53,11,500/-
JDr విలువ: ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
బి.నాగశేషు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
06-11-25 సెల్:9397919008